ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం**

Regd. A-301

File Copy
Information
Athens Hyd. A.

ఆంధ్రభూమి చందాలు

	పేటంటు ద్వారా	పోస్టు ద్వారా	పబ్లిషరు ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	30.60	30.60	28.00
అం. సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

దసరా పండుగకు
సరికొత్త వమూనా చీరలు
బెంగుళూర్, కంచి, ధర్మవరం, గద్వాల, పేరం, కోయంబతూర్, మధుర, చీరలు, కమ్మలు, ఇతర రకాల వస్త్రములు తరచుమైన ధరలకు లభించును.
జి. అచ్యుతం
పత్తర్ గట్టి—హైదరాబాద్
తప్పక సందర్శించండి

111262

సంపుటి 5 : సంచిక 349 ★ సికిందరాబాద్ 22-9-1965 బుధవారం ★ 4 పేజీలు: 7 పైసలు

చైనాదళాలపైమన సేన ఎదురుకాల్పులు

పెకింగ్ కవ్వింపు చర్యల కారణంగా నాథులా సమీపంలో తొలి సంఘర్షణ

లడాక్, బారాహోతీ ప్రాంతాలలో కూడా శత్రు సైన్యాల సంచలనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (యు.ఎన్.ఐ, పి.టి.ఐ)

సిక్కిమ్-టిబెట్ సరిహద్దులో మూడు రోజులుగా చైనా తన కవ్వింపు చర్యలను, దురాక్రమణ కార్యకలాపాలను తీవ్రతరం చేసిన తర్వాత తొలిసారిగా నేడు భారత దళాలు చైనా సైనికులపై ఎదురు కాల్పులు జరిపినవి.

ఈ సంఘటన సముద్ర మట్టానికి 14,500 అడుగుల ఎత్తుపైన ఉన్న నాథులా వద్ద గతరాత్రి 2 గంటల సమయానికి సరిహద్దు అవతలివైపు నుండి చైనా సైనికులు మన చౌకీపై కాల్పులు ప్రారంభించినప్పుడు జరిగినది.

ఇరుపక్షాలకు కూడా జనష్టమేమీ సంభవించలేదని అధికార ప్రతినిధి ఒకరు తర్వాత చెప్పారు. భారత దళాలు సరిహద్దుకు పూర్తిగా ఇవతలి వైపునే ఉన్నాయని కూడా స్పష్టం చేశారు.

ఇరుపక్షాలు చిన్నతరహా ఆయుధాలను మాత్రమే ఉపయోగించిన ఈ సంఘటనను అధికారవర్గాలవారు స్వల్ప సంఘర్షణ అని వర్ణించారు.

1962లో చైనా భారీయెత్తున దండయాత్ర జరిపి ఏకపక్షంగా పోరాటం విరమించిన తర్వాత ఉభయసేనలమధ్య మళ్ళీ పరస్పరం కాల్పులు జరగడం ఇదే ప్రథమం.

అందుచేత ఈ సంఘర్షణ స్వల్పమైనదే అయినప్పటికీ రాబోయే పరిణామాలకు మార్గదర్శనంవంటిది కావచ్చునని భావిస్తున్నారు.

సరిహద్దు అతిక్రమణ

చైనాసేనలు సరిహద్దును అతిక్రమించాయా అని ప్రశ్నించగా ఉభయ ప్రాంతంలో పర్వత శిఖరాగ్రం వెడల్పుగా ఉన్నందున చైనీస్ సైనికులు ఎక్కడైనా వందగజాలవరకూ భారత భూభాగంలోకి వచ్చి ఉండవచ్చునని భారతీయదళాలు మాత్రం సిక్కిమ్‌లోగాని లడాక్‌లోగాని సరిహద్దుకు పూర్తిగా ఇవతలివైపే ఉన్నారని అన్నారు.

వెరే ప్రశ్నలకు సమాధానమిస్తూ అధికారప్రతినిధి చైనా సేనలు సిక్కిమ్ సరిహద్దుకు పూర్తిగా దగ్గరకువచ్చాయన్నారు. ఒకచోట చైనాసేన ఒక కందకాన్ని నిర్మించి ఉన్నది. కొంత వెనుక భాగంలో వారు ఫిరంగులను సంఖ్యలో ఉన్నారు. కాని మొత్తంమీద సిక్కిమ్‌కు అభిముఖంగాఉన్న ప్రాంతంలో వారి సంఖ్య "చాలా పెద్దగా" ఉన్నది.

బారాహోతీలో సమీకరణ

మధ్య రంగంలో ఉత్తరప్రదేశ్-టిబెట్ సరిహద్దులోని బారాహోతీవద్ద చైనా సేనల సంచలనం కాన వచ్చినది. అయితే సిక్కిమ్ సరిహద్దులో చైనాసేనల సంఖ్యలో పోల్చినప్పుడు ఇది చెప్పుకోదగినదేమీకాదు.

సిక్కిం టిబెట్ సరిహద్దులో నాథులా వద్దకు చోలా కనుమలకు ఆవలి వైపులో చైనాసేనలు మోహరించి ఉన్నాయి. చోలా కొండలు ఆవే నాథులాకు ఆగ్నేయదిశలో ఉన్నాయి.

నాథులా ప్రాంతంపై చైనా సేనలు నిన్న మూడు సార్లు కాల్పులు జరిపాయి.

నేటి ఉదయం రెండుగంటల 30 నిముషాలకు నాథులాలోని మన సావరంపై చైనా సైనికులు కాల్పులు జరిపారు. శత్రుసేనల కార్యకలాపాలను గమనించే అవకాశం లేకుండా చేయడానికే కీలక ప్రాధాన్యతగల ఆ కొండను వదలి మన సైనికులు వెళ్ళిపోవడం జరిగిందని కాల్పులు జరుపుతున్నట్టు కనిపిస్తున్నది.

లడాక్‌లో నిదెమ్‌చోక్ హాట్‌స్ప్రింగ్ దౌలత్ బేగ్ ఓల్డీ ప్రాంతాలలో చైనా సైనికులు వాహన సంచలనం కనిపించింది. ఖుర్నాక్ పిరిజాప్ ప్రాంతాలలోకూడా వాహనాల సంచలనం కనిపించింది.

రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ సైనికులు ఉపయోగించినటువంటి టైటు కూడా చాంగ్‌లా ప్రాంతంలో ఈ నెల 18వ తేదీన కనిపించినట్టు అధికారులు అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

సిక్కిం ప్రజల ధైర్య స్థైర్యాలు

గాంగ్‌టాక్, సెప్టెంబర్ 21 (యు. ఎన్. ఐ)

చైనా బెదరింపులను ఖాతరుచేయకుండానే సిక్కిం రాజధాని ప్రజలు ప్రశాంతంగా ఎవరి పనులను వారు చూచుకుంటున్నారు.

అయితే వైమానిక దాడులనుండి రక్షణకు నగరంలో కందకాలు ప్రవ్వుతున్నారు.

ఒక ఉన్నతాధికారిని పొరరక్షణకమిటీలో గా నియమించారు.

గాంగ్‌టాక్‌లో తొలిసారిగా గతరాత్రి బ్లాక్ అవుట్ జరిపారు. అనుమానాస్పదేశాలలో కందకాలు తవ్వుతున్నారు. సిక్కిమ్ ప్రజలు తమంతట తామే ముందుకు వచ్చి పొరరక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

బెదరింపులతో చైనా నుండి మరో లేఖ

పెకింగ్, సెప్టెంబర్ 21 (రాయిటర్)

భారత-చైనా సరిహద్దును అతిక్రమించడం, కవ్వింపు చర్యలకు పాల్పడడం వెంటనే కట్టిపెట్టవలసినదిగా భారత దేశాన్ని హెచ్చరిస్తూ చైనా మరొక పత్రం ఇండియాకు అందచేసినదని నవ చైనా వార్తా సంస్థ ప్రచురించినది.

పెకింగ్‌లోని భారత దౌత్యాధికారి శ్రీ టి.ఎన్. మెహరోత్రాకు నిన్న తెల్ల వారుజామున యీ పత్రాన్ని అందచేశారు.

సరిహద్దు ఉల్లంఘనలవల్ల వచ్చే పరిణామాల పూర్తి బాధ్యత ఇండియాదే అని ఆ పత్రంలో పేర్కొన్నారు.

టిబెట్ సరిహద్దుదాటి భారత సైనికులు నాలుగు మైళ్ళు చైనా భూభాగంలోకి చొచ్చుకువచ్చారని నివిలియన్ గస్తీ కేంద్రంపై కాల్పులుజరిపారని అంతకుముందు చైనా ఆరోపించినది.

భారత చైనా సరిహద్దు పశ్చిమరంగంలోని జామ్‌చిలేలోనికి మనసైనికులు ప్రవేశించారని చైనావారులపై అకారణంగా కాల్పులు జరపారని చైనా తన పత్రంలో ఆరోపించినది.

1962లో భారత దేశ పాయింటు దురాక్రమణను ప్రతిఘటించిన తరువాత డామ్‌చిలె సంఘటనవంటి ఉద్రిక్త కవ్వింపుచర్యకు ఇండియా పాల్పడలేదని కూడా పత్రంలో పేర్కొన్నారు.

చైనా ఆరోపణలకు ఢిల్లీ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పిటిఐ)

సిక్కిమ్ రంగంలోనికి చైనా భూభాగం ఉమ్‌చుక్‌లోనికి భారత సైన్యాలు తొచ్చుకువచ్చాయని చైనా నిలిచియన్లపై కాల్పులు జరిపాయని చైనా చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం నేడు తోసిపుచ్చినది.

చైనా ప్రభుతం నిన్న అందచేసిన జ్ఞాపకాన్ని ఇండియా నేడు ఖండితంగా సమాధానం ఇచ్చినది.

ఢిల్లీలోని చైనా దౌత్య కార్యాలయానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ విడిగా మరొక ఆక్షేపణ పత్రాన్ని అందిస్తూ ఉత్తర సరిహద్దులో చైనా కవ్వింపు చర్యల పట్ల తన తీవ్ర ఆక్షేపణను తెలియచేసినది.

చైనా ప్రభుత్వం హెచ్చరికలు బెదరింపులు చేస్తూ పత్రాలు పంపిన తరువాత ప్రమాదం జరుగుతున్నదని కేవలం అకారణ కవ్వింపు చర్యలు దురాక్రమణ చర్యలు మాత్రమేనని భారత ప్రభుత్వం భావించవలసి వస్తోందని ఇండియా తన ఆక్షేపణ పత్రంలో పేర్కొన్నది.

చైనా ప్రభుతం యథార్థాలను వక్రీకరించి ప్రచారాన్ని మోసగించాలని భారీయెత్తున దురాక్రమణ చేయడానికి పాకులాడుతున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు.

నిజానికి చైనా సైనికులే సరిహద్దు దాటి భారత సైనికులపై కాల్పులు జరిపారని కూడా ఆ లేఖలో స్పష్టం చేశారు.

భారత దేశంపట్ల వహిస్తున్న యుద్ధోన్మాద వైఖరిని మానుకోవలసినదిగా కూడా చైనాను కోరినది.

1962 దురాక్రమణ తరువాత చైనా ప్రకటించిన అధికారరేఖను ఇండియా గుర్తించకపోయిన ప్రతిఘటనే శాంతి పరిరక్షణకు భారత సైన్యాలు యీ రేఖనుదాటలేదని, లడాఖ్‌లోని దురాక్రమణను చైనా శాంతి యుతంగానే జరిపేయగలదని ఇండియా భావిస్తున్నదనికూడా ఆ లేఖలో స్పష్టం చేశారు.

పాకిస్తాన్ దురాక్రమణను ఖండించడానికి నగరంలో ఈ నెల 19వ తేదీ షాలిబండా ప్రాంతంలో ఏర్పాటైన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం. మేయర్ శ్రీమతి సరోజినీ దేవి సభకు అధ్యక్షత వహించారు.

సరిహద్దుల పరిస్థితిపై పార్లమెంటు సభ్యుల సలహా సంఘం

ప్రతిపక్షాల అభ్యర్థనకు శాస్త్రి సమ్మతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పి. టి. ఐ)

సరిహద్దులలో పరిణామాలపై పార్లమెంటు సమావేశాలలో లేని కాలంలో అత్యవసర సంప్రతింపులు జరపడానికి పార్లమెంటు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించాలన్న ప్రతిపాదనకు ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సమ్మతించినట్టు తెలుస్తున్నది.

ప్రధాని నేటి మధ్యాహ్నం ప్రతిపక్ష నాయకులతో జరిపిన సమావేశంలో పై సూచనచేయడం జరిగింది.

పార్లమెంటు సమావేశం మరి కొన్ని రోజులలో వాయిదాపడుతున్న కారణంగా, సరిహద్దుల పరిస్థితికి సంబంధించిన విషయాలపై ప్రభుత్వం నిర్ణయాలు గైకొనేముందు ప్రతిపక్షాలతో సంప్రతించడానికి ఏర్పాట్లు జరగాలని ప్రతిపక్ష నాయకులు కోరారు.

మండలితీర్మానంపై ప్రతిపక్ష నాయకులకు ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నేడు ప్రతిపక్ష నాయకులను కలుసుకుని మండలి తీర్మానంపట్ల భారత ప్రభుత్వ వైఖరిని వివరించారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ చర్యను బలపరచినట్టు తెలుస్తున్నది.

సియాల్‌కోట-చప్రాల్ రోడ్డు వద్ద పాకిస్తాన్‌కు తీవ్ర నష్టాలు

పంజాబ్‌లో పెక్కుగ్రామాలపై శత్రువిమానాలు బాంబులు వేసినఫలితంగా ఆరుగురి మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (యు. ఎన్. ఐ., పి. టి ఐ)

మన వైమానిక దళానికి చెందిన సాన్ జెట్రా విమానాలు కచ్-పిండు సరిహద్దులకు 20 మైళ్ళ దూరంలోని బదిన్‌లో పాకిస్తాన్ వైమానిక దళం రేడార్ కేంద్రంపై నేడు పట్టపగలు దాడి జరిపాయి.

దాడి జరిపిన లక్ష్యం వద్ద బాంబులు పేల్చి మంటలు చెలరేగడం కనిపించింది. మన విమానాల నుండి రాకెట్లను ప్రయోగించి రేడార్ పరికరాన్ని నేలగూల్చారు.

బదిన్ కేంద్రంలోని రేడార్ పరికరాలు అత్యంత శక్తివంతమైనవనీ, భారత భూభాగంలో విస్తృత ప్రాంతంలో విహరించే విమానాలను అక్కడ నుండి చూడడానికి అవకాశం కలదని తెలుస్తున్నది. కిన్‌రాణ్‌లో ఇటీవల జరిగిన పోరాటంలో పాకిస్తాని విమాన దాడులను ఇదే కేంద్రం నుండి నిర్దేశించారు.

ఫిరోజ్‌పూర్ జిల్లా పరిహద్దులలో వేనిబాలా సమీపంగా నేటి వేకువ జామున మన సైన్యాలు మరో పాకిస్తాని షెర్మన్ టాంకుమరొక్క నేదరనిస్థితిలో స్వాధీనపరచుకున్నారని చండీగఢ్ లో అధికార ప్రతినిధి తెలిపారు. టాంకులో పాటు పాకిస్తాని సిబ్బందినికూడా పట్టుకోవడం జరిగింది.

మన సైన్యాలు ఈ నెల 19వ తర్వాత స్వాధీనపరచుకున్న షెర్మన్ టాంకుల సంఖ్య దీనితోకలిసి మూడుకు పెరిగింది.

ఈ ప్రాంతంలో నిన్న ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతూ ఉన్నాయి. మన సైన్యాలు శత్రుదళాలపై తీవ్రవత్తిడి కొనసాగిస్తున్నాయి.

సియాల్‌కోట వద్ద పాక్ నష్టాలు

ఇది ఇలా ఉండగా, సియాల్‌కోట్-చప్రాల్ రోడ్డు ప్రాంతంలో పాకిస్తాని బలాలు జరిపిన ఎదురుదాడిని మనసేనలు తిప్పికొట్టాయి.

మదేక్ గఢ్‌కు వాయవ్య దిశన ఆరు గు మైళ్ళ ప్రాంతంలో పాయుధశకటాలతో పోరాడుతున్న పదాతిదళం సమీక్షత మవుతున్నట్టు కనిపించింది. మన శతఘ్ని దళం వెంటనే శాత్రువులు జరపగా శత్రు సేనలు చెలాచెదరయాయి. తిలక్ పూర్, ముహమ్మదీపూర్ వద్ద కల పాకిస్తాని సావరాలను ఈ నెల 19వ తేదీన మన సేనలు ధ్వంసం చేశాయి.

ఈ సావరాలు మదేక్ గఢ్ కు వాయవ్యదిశలో సుమారు మూడు మైళ్ళ దూరాన ఉన్నాయి.

జాము సెక్టారులో ఫిల్లౌరా తెహ్సీ

(మిగతా 4వ పేజీలో)

పాక్ విమానాదాడులలో ఆరుగురి మృతి

పాకిస్తాని విమానాలు నేటి ఉదయం గాజారోడ్డు, గాంధ్రా పట్టణంపై మూడు పర్యాయాలు బాంబులు వేసాయి.

హోషియార్ పూర్ జిల్లాలోని హుసేన్ పూర్ గ్రామంపై పాక్ విమానాలు నాలుగు బాంబులు వేసాయి ఒక బాంబు జాడ కనిపించిన ఫలితంగా జాడ కూలింది. పంటలకుకూడా నష్టం కలిగింది.

హుసేన్ పూర్‌కు ఒక మైలుదూరంలోని పాత్రా గ్రామంపైకూడా పాక్ విమానం బాంబు వేసింది. కాని ఆ బాంబు ప్రేలలేదు.

నేటి వేకువ జామున 4-15 గంటలకు జోధ్‌పూర్ ప్రాంతంలో పాకిస్తాని విమానాలు రెండు పర్యాయాలు దాడులు చేసాయి. విమాన విధ్వంసక శతఘ్నులు కాల్పులు జరిపాయి. శత్రు విమానాలు రెండు గ్రామాలపై డజన్ బాంబులు వేసాయి.

అమృత్‌సర్ పైకి వచ్చిన విమానాల తరిమివేత

అమృత్‌సర్ పట్టణంపై దాడులు జరపడానికి పాకిస్తాని సేబర్ జెట్ విమానాలు గత రాత్రి 7 గంటల సుంది నేటి వేకువజామున 4 గంటల మధ్య ఐదు పర్యాయాలు ప్రయత్నం చేసాయి. కాని విమాన విధ్వంసక శతఘ్నులు కాల్పులు జరిపి శత్రు విమానాలను తరిమివేసాయి.

జలంధర్ జిలాలో రెండు గ్రామాలపై పాకిస్తాని విమానాలు నేటి ఉదయం బాంబులువేసిన ఫలితంగా ముగ్గురు వ్యక్తులు మరణించారు.

కూచ్ బిహార్ సరిహద్దులో పాక్ కాల్పులు

సిలిగురి, సెప్టెంబర్ 21 (పి. టి. ఐ)

కూచ్ బిహార్ జిల్లాలోని దిన్‌హాటా పోలీసుస్టేషన్ ప్రాంతంలోని జలాతర్ అనేచోట నిన్న మధ్యాహ్నం పాకిస్తాన్ దళాలు కాల్పులు జరిపాయని నేడు ఇక్కడ అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

కాల్పులు గంటన్నరసేపు కొనసాగాయి. నష్టాల వివరాలు ఇంకా తెలియలేదు.

ఉత్తర బెంగాల్ సరిహద్దులలో "భారీయెత్తున" పాకిస్తాని సైన్యాల సమీకరణ జరుగుతున్నట్టు అధికార వర్గాలవారు వెల్లడించారు. సరిహద్దు పొడవునా కీలకమైన ప్రదేశాలవద్ద పాకిస్తాన్ సైనికులు కందకాలు త్రవ్వుతున్నారు.

పాకిస్తాని సైనికులు కందకాలు త్రవ్వడం వంటి చర్యలు చేస్తుంటే చూసి ఆ ప్రాంతంలోని పౌరప్రజలు ఆందోళన చెంది ఊళ్లు వదలి వెళ్ళిపోతున్నారు.

మన ప్రాంతంలో ప్రజలు మామూలుగానే పనిపాటలు చేసుకుంటున్నారు. మన సైనికులు రక్షణ ఏర్పాట్లు పాటిస్తున్నారు.

రాజస్థాన్ సరిహద్దులో పాకిస్తాన్ సైన్యాల సమీకరణ

జైపూర్: రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలోని శ్రీకర్ణపురానికి అభిముఖంగా పాకిస్తాని సైన్యం భారీ యెత్తున సమీకరించి ఉన్నట్టు నేటి రాత్రి ఇక్కడ అధికారికంగా తెలిసినది. (యుఎన్ ఐ)

రేపు ఛాగ్లా ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (యు ఎన్ ఐ)

అక్షరాజ్యసమితి భద్రతామండలిలో ఇండియా తరపున వాదించడానికి వెళ్ళిన కేంద్రవిద్యా మంత్రి శ్రీ ఎమ్ సి ఛాగ్లా బొంబాయిలో ఒక రోజు గడిపి 23వ తేదీ వాడు ఢిల్లీ వస్తారు.

యుద్ధరంగం విశేషాలు

న్యూఢిల్లీ, మంగళవారం వాడు వివిధ యుద్ధరంగాలలో విశేషాలు ఈ విధంగా ఉన్నాయి

సిక్కిం: ఇండియా – చైనా సేనలు నాథులా ప్రాంతంలో పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. జన నష్టం జరగలేదు

లడాక్: దెమ్‌చుక్, దౌలత్ బేగ్ ఓల్డీ, ఖుర్నాక్, హాట్ స్ప్రింగ్స్ రంగాలలో చైనా దళాల సమీకరణ జరుగుతున్నది

మధ్యరంగం: బారాహోతీవద్ద చైనా దళాలు సమీకరిస్తున్నాయి

రాజస్థాన్ రంగం: గర్రారోడ్ స్టేషన్‌కు 18 మైళ్ళ వాయవ్యంలో ఉన్న దాలీలో మన సైన్యాలు సాధీనపరచుకున్నాయి

సియాల్‌కోట రంగం: సియాల్‌కోట చప్రాల్ రోడ్డు ప్రాంతంలో పాకిస్తాని ఎదురుదాడిని మన సేనలు విఫలం చేశాయి

లాహోర్ రంగం: ఇచ్ఛోగిల్ కాలవ ఆవలివైపు మన సైన్యం శత్రు నిర్మాణాల చర్యలు సాగిస్తున్నది. 15 కొత్త శత్రుటాంకులు నిన్న ధ్వంసమైనాయి

ఛాంబ్ రంగం: శత్రువులకు వెనకవైపు నుండి వెళ్ళి మనదళాలు నిన్న ఆకస్మిక దాడి జరిపి 60 మంది పాక్ సైనికులను హతమార్చినవి

విమాన దాడులు. పఠాన్‌కోట్ లో మన విమానాలు ఎనిమిది శత్రు టాంకులను ధ్వంసం చేశాయి. జెసోర్‌లోని ప్రాంతంలో శత్రు టాంకులపై సైనిక సమూహాలపై దాడులు జరిపాయి. రెండు టాంకులు రెండు శకటాలు ధ్వంసమైనాయి. సర్గోధా విమాన స్థావరంపై మన విమానాలు మరోసారి దాడిజరిపి యంత్ర పరికరాలకు తీవ్రనష్టం కలిగించాయి

చైనా ఆరోపణలకు ఢిల్లీ తిరస్కృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పిటిఐ)

సిక్కిమ్ రంగంలోనికి చైనా భూభాగం ఉమ్‌చుక్‌లోనికి భారత సైన్యాలు తొచ్చుకువచ్చాయని చైనా సిలిలియన్లపై కాల్పులు జరిపాయని చైనా చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం నేడు తోసిపుచ్చినది.

చైనా ప్రభుతం నిన్న అందచేసిన జ్ఞాపకానికి ఇండియా నేడు ఖండితంగా సమాధానం ఇచ్చినది

ఢిల్లీలోని చైనా దౌత్య కార్యాలయానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ విడిగా మరొక ఆక్షేపణ పత్రాన్ని అందిస్తూ ఉత్తర సరిహద్దులో చైనా కవ్వింపు చర్యల పట్ల తన తీవ్ర ఆక్షేపణను తెలియచేసినది

చైనా ప్రభుత్వం హెచ్చరికలు బెదరింపులు చేస్తూ పత్రాలు పంపిన తరువాత ప్రమాదం జరుగుతున్నదని కేవలం అకారణ కవ్వింపు చర్యలు దురాక్రమణ చర్యలు మాత్రమేనని భారత ప్రభుత్వం భావించవలసి వస్తోందని ఇండియా తన ఆక్షేపణ పత్రంలో పేర్కొన్నది.

చైనా ప్రభుతం యథార్థాలను వక్రీకరించి ప్రచారాన్ని మోసగించాలని భారీయెత్తున దురాక్రమణ చేయడానికి పాకులాడుతున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు

నిజానికి చైనా సైనికులే సరిహద్దు దాటి భారత సైనికులపై కాల్పులు జరిపారని కూడా ఆ లేఖలో స్పష్టం చేశారు

భారత దేశంపట్ల వహిస్తున్న యుద్ధోన్మాద వైఖరిని మానుకోవలసినదిగా కూడా చైనాను కోరినది.

1962 దురాక్రమణ తరువాత చైనా ప్రకటించిన అధికారరేఖను ఇండియా గుర్తించకపోయిన ప్రతిఘటనే శాంతి పరిరక్షణకు భారత సైన్యాలు యీ రేఖనుదాటలేదని, లడాఖ్‌లోని దురాక్రమణను చైనా శాంతి యుతంగానే జరిపేయగలదని ఇండియా భావిస్తున్నదనికూడా ఆ లేఖలో స్పష్టం చేశారు.

జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం

ప్రధాన కార్యదర్శి నివేదికలో భారత-పాకిస్తాన్ పోరాటం ప్రస్తావన

అక్షరాజ్యసమితి సెప్టెంబర్ 21 పిటిఐ

కేవలం కాలగమనంలో అవే పరిష్కారం కాగలవనే ఆశతో దేశాల మధ్య వివాదం భావన భగ్నపరచే ఆవిష్కరణలను పరిష్కరించకుండా వదలి వేయడంవల్ల ప్రపంచం ఎదుర్కొనవలసివచ్చే తీవ్రవిమర్శలను గూర్చి సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నేడు హెచ్చరించారు

నేడిక్కడ ప్రారంభం అయిన సమితి జనరల్ అసెంబ్లీకి సమర్పించిన వార్షిక నివేదిక పరిచయపత్రంలో ఉథాంట్ పై విధంగా హెచ్చరికచేశారు

ఇటీవల కాలంలో అంతర్జాతీయ పరిస్థితి చాలా ఆందోళనకరంగా పరిణమించింది. సుదీర్ఘకాలంనుండి నస్తువ్వు కాశ్మీర్ సమస్యపై భారత-పాక్ దేశాలమధ్య పోయిన సంఘర్షణ ప్రారంభమైనది ఈ వత్తం ప్రాచ్య ప్రపంచంలో, భద్రతామండలి తీర్మానాలకు అనుగుణంగా ఉభయ దేశాల మధ్యా పోరాట విరమణకై తీవ్రంగా కృషి జరుపుతున్నామని ఇంతవరకు యూ ఎన్ ఓ పేర్కొన్నారు.

సమస్యపై భద్రతామండలి చేసిన తీర్మానాలు దృష్టిలో పెట్టుకుని శాంతియుత పరిష్కారం పునరుద్ధరణకు కృషి జరుపుతున్నామని ఇంతవరకు యూ ఎన్ ఓ పేర్కొన్నారు.

నేడు ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పిటిఐ)

భద్రతామండలి తీర్మానం పై ప్రధాని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటన నేడు చేయనున్నారు. రేపు చర్చలేదని లోక్‌సభలో స్పీకర్ చెప్పారు

యు. పి. అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

లక్నో, సెప్టెంబర్ 21 యుఎన్ ఐ

కొన్ని సమస్యల ప్రతిపాదనలను పరిష్కరించే ముందు తమ అభిప్రాయాలను వినవలసిందుకు నిరసనగా ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

పంచాంగం

బుధవారం 22 సెప్టెంబర్ 65

శ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద కృష్ణ ద్వాదశి సాయంత్రం గం 3-45 నిం॥ వరకు. తదుపరి త్రయోదశి. ఆశ్లేష సాయం గం 4-12 నిం॥ వరకు. తర్వాత మఘ. వర్జ్యం ఉదయం గం 8-11 నిం॥ నుండి 7-40 వి.ల వరకు. మరల రాత్రి తెల్లవారు జామున గం 3-45 నిం॥ నుండి గం 5-18 నిం॥ వరకు.

ఉదయము. మధ్యాహ్నము వస్త్ర ప్రయత్నములకూ శుభముకాదు. క్రొత్తవ్యాపారములను ప్రారంభించుట గృహ వాస్తవియందు నూతనులు చేయుట ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు స్పెక్యులేషన్ క్రీడారంగ సంబంధ విషయములు శుభఫలితములనీయజాలవు

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార సంబంధ విషయములకు ఒప్పందములకూ బంధు మిత్రులనుండి సహాయ పేక్షకూ బహిరంగ వర్తనకూ స్పెక్యులేషన్‌కూ అనుకూలము.

ఆంధ్రభూమి

బుధవారం, 22 సెప్టెంబర్ 1965

దుష్టనియంతల పన్నాగాలేమిటి?

క్షణక్షణం మారుతున్న పరిణామాలను మన దేశ ప్రజలు గమనిస్తూ, ముందు ఏమి జరగనున్నదా అని ఆత్రం చెందడం సహజం. ఆత్రాన్ని ఆందోళనగా ఎవరూ భావించనక్కరలేదు. ఆందోళనకు బదులు స్థిరసంకల్పాలు, అచంచల ధైర్యం మొత్తం జాతిలో ద్యోతకమవుతున్నాయి. శత్రువుల కత్తి ఝుళిపింపులు జాతిని మరింత గట్టి పరుస్తున్నాయి. పాకిస్తాన్ శత్రువు మిలిటరీ రంగంలో వెన్నెముక విరిగి, ఒక రకమైన ఉన్మాదంతో ఘాతుక చర్యకు దిగుతున్నాడు.

విమానదాడులు జరిపి సివిల్ ప్రజాస్థావరాలపై బాంబులు వేసే రాక్షస కృత్యానికి తలపడుతున్నాడు. ప్రజల స్థైర్యాన్ని సడలింప చేయాలని అతడి వ్యర్థ ప్రయత్నం. గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ విమానంపై బాంబులు జరిపి కూల్చివేయడం హీనాతిహీనమైన కిరాతక చర్య. ఆ సంఘటన యావద్భారతాన్నీ చలింప చేయడమేకాక, సభ్యప్రపంచానికి ఏవగింపు కలిగిస్తుంది. అందుకు ప్రతీకారాన్ని పాక్ నియంతలు మరొక విధంగా అనుభవించక పోరు.

అలాంటి అధమ ప్రవర్తనకు శత్రువు దిగినా సరే నిబ్బరంగా ఉండడం మన కర్తవ్యం. అందుకే మన సైన్యాలుగాని, వైమానిక దళంగాని పాక్ పౌరస్థావరాల జోలికి పోవడం లేదు; మన సంఘర్షణ పాక్ ప్రజలతో కాదు. నియంతల దుష్ట ప్రచారానికి లోబడి, వాళ్లు కూడా ఇండియా పట్ల దేష్యాన్ని పెలిగక్కుతూ ఉండవచ్చు. హిట్లర్ రాక్షసత్వం నుండి బైట పడడానికి జర్మన్ ప్రజలకు చాలాకాలం పట్టింది. అదేవిధంగా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అంటే ఏమిటో తెలియని పాక్ ప్రజలకు కనువిప్పు కలగడానికి సమయంపట్టవచ్చు. ఆ సమయం త్వరలోనే వస్తుంది. పతనం అవబోయే ముందు నియంతలు మరీ పైశాచికంగా ప్రవర్తిస్తారు. అయూబ్‌ఖాన్ నేడు అదే చేస్తున్నాడు. పతనం తథ్య మవడానికి అంతకన్న వేరే సూచన అక్కరలేదు.

మన పట్టణాలపై పాకిస్తాన్ వైమానిక దాడులు అమాయక ప్రాణులను బలిగొంటూంటే బాధగా వేదనగా ఉండడం సహజం కాని నిబ్బరంగా ఉండి సిగ్రహాన్ని ప్రదర్శించక తప్పదు. అందుకే మన సైన్యాలు తమ లక్ష్యాన్ని చెదరనివ్వకండా పాకిస్తాన్ మిలిటరీ స్థావరాలను ధ్వంసం చేయడంలో ఏకాగ్రత చూపి విజయాలను సాధిస్తున్నారు.

ఈ అంశాలను సమగ్రంగా, లోతుగా అర్థం చేసుకుంటేగాని తణక్షణం మారుతున్న పరిస్థితులను సమన్వయ పరచుకుని చైనా, పాకిస్తాన్ నియంతల కుట్రలను, పన్నాగాలను అంచనా వేయడం కష్టమవుతుంది.

తోడుదొంగలైన ఇద్దరు నియంతలూ ఏ మేరకు మారణహోమానికి సంసిద్ధంగా ఉన్నారో నేడో రేపో స్పష్టంగా తెలిపోతుంది. అమెరికా యిచ్చిన ఆయుధబలంతో దర్పంగా ఇండియాతో ఢీకొన్న అయూబ్ హిట్లర్ భంగపాటు చెందే పరికి ఆంగ్లో-అమెరికన్ పాలకులకు బాధ కలిగింది. అతడి ప్రతిష్ఠను కాపాడడానికి రంగంలోకి దిగారు. తత్ఫలితంగా భద్రతామండలి కాల్పుల విరమణ తీర్మానాన్ని చేసింది. కాశ్మీర్ గురించిన రాజకీయ పరతులు లేకుండా కాల్పుల విరమణకు మన ప్రభుత్వం యీ వరకే అంగీకరించింది. మండలి తీర్మానంలో చాలా మడతపేచీలున్నప్పటికీ, మిలిటరీ పరంగా కాల్పుల విరమణకు మన ప్రభుత్వం సహకరిస్తుంది.

సరిగ్గా ఈ ఘటంలో రంగంలోకి చైనా ప్రవేశించి సంఘర్షణకు కొత్త మలుపు యిచ్చింది. మనతో పోరాటానికి దిగడానికి సమాయత్తమవుతున్నది.

ఇండియా-పాకిస్తాన్ సైన్యాల కాల్పుల విరమణకు గడువు నేటి మధ్యాహ్నం. చైనా పెట్టిన గడువు నేటి అర్ధరాత్రి ఈ లోపుగానే సరిహద్దుల వద్ద చైనా సైన్యాలు హుంకరిస్తున్నాయి. మన చిటుక్కుమంటే చాలు మనపై విరుచుకు పడడానికి సిద్ధంగా ఉన్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియదు. ఏ నిముషంలోనైనా సంఘర్షణ ప్రారంభం కావచ్చు.

కాల్పుల విరమణకు పాకిస్తాన్ అంగీకరిస్తుందా లేదా అనేది యీ వారాళ తెలిసిపోతుంది. ఇంతవరకూ సూచనలను చూస్తే పాకిస్తాన్ అంగీకరించేటట్లు లేదు. పోరాటాన్ని కొనసాగించవలసిందనే. కాను కూడా రంగంలోకి దిగుతానని చైనీయులు పాకిస్తాన్‌కు హామీ యిచ్చారా? ఇండోనేషియా-చైనా కూటంలోకి పాకిస్తాన్ పూర్తిగా లీనమైపోయి అమెరికాను సైతం ధిక్కరిస్తుందా? పాకిస్తాన్ యీవాళ కూడా సరియైన జవాబు చెప్పకండా మౌనం వహిస్తే అటు సిక్కిమ్‌లోకి చైనా చొచ్చుకు వస్తే, భద్రతామండలి గాని, అమెరికాగాని చేసేదేముంది?

ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు నేడూ, రేపూ జరిగే సంఘటనల ద్వారాగానే జవాబులు దొరకవు. అన్నింటికీ సర్వసిద్ధంగా ఉండడమే మన కర్తవ్యం.

రాజకీయ పర్యావలోకనం

ప్లెబిసైట్ ప్రసక్తి ఎత్తడానికి అనర్హుడు అయూబ్

సాయుధ పోరాట విరమణకు అంగీకరించవల్సిందిగా విదేశ రాజ్యాలు కశ్మీర్ విజ్ఞప్తికి కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం యిస్తే తప్ప పోరాట విరమణకు అంగీకరించేదీలేదని అయూబ్‌ఖాన్ సమాధానం యిచ్చారు.

కాశ్మీర్ ప్రజల రక్షకులుగా యిట్టి పాత్రను ధరించడంలో పాకిస్తాన్ పాలకుల అసలు ఉద్దేశ్యం ఏమిటి? కాశ్మీర్ ప్రజల తరపున మాట్లాడడానికి వాదించడానికి పాకిస్తాన్‌కు నైతికంగాగాని న్యాయశాస్త్రరీత్యాగాని హక్కేమి వుంది

విరోధుల విషయంలో యితర దేశాలను దేదిరించేటప్పుడు ఆ దేదిరింపులు నైతిక పదజాలతో కూడి వుండాలనీ, అమాయిక ప్రజలు తేలికగా నమ్మేందుకు అవకర్నుబాధాన్ని తెవదీసి దానికి అనుగుణంగా ప్రకటనలు చేయాలనీహిటర్ ఒక తోట వాడుకున్నాడు యూరప్ పై పన్నాగాలు తత్వం అగ్రేసివ్‌మైన అర్రన్‌జాతికి వుందన్న థీమ్‌తో ఆ ఇద్దరు నాయకులు తొలి దశలో స్వయం నిర్ణయాధికారి మాట్లాడాన్ని హిట్లర్ ప్రయోగించాడు. హిట్లర్ కనవటవాటలాగే మొదట్లో పశ్చిమ రాజ్యాలు మోపాయినమాట నిజమే. ఈవాడు పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ హిట్లర్ మాట్లాడిన పల్లే పెమ్మన్నాడు. ఈ ధర్మ పన్నాలను అయూబ్ కిజాయితీతో పరిశీలిస్తున్నాడా, లేక తన దురాక్రమణ లక్ష్యాలకు దానిని ముసుగుగా వుపయోగించుకుంటున్నాడా అన్న విషయాని పరిశీలిద్దాం

పాకిస్తాన్ చరిత్ర ఏమిటి? స్వయం నిర్ణయాధికార మాట్లాడాన్ని పాకిస్తాన్ కిహరంగంగా, విద్రవిడిగా వుల్లంఘించినట్టుగా ప్రపంచంలో ఏ దేశంవుల్లంఘించలేదు. నేటికీ పాకిస్తాన్‌లోకలుపుకున్న ప్రాంతాలు అనేకం వున్నాయి. ఆ ప్రాంతాల ప్రజలకు స్వయం నిర్ణయాధికార సౌకర్యంగానీ అవకాశంగానీ యివ్వకుండానే పాకిస్తాన్ వాటిని స్వాధీనపరచుకుంది అవిధంగా పాకిస్తాన్ కలుపుకున్న ప్రాంతాలు యివి ఫక్తూనిస్తాన్ బలూచిస్తాన్ చిత్రాల్. కాలక్రమేణ పూర్వ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ మాట అల్లా ఉంచండి. ఎందుకంటే దాని పై అధికారాన్ని పాకిస్తాన్ త్వరలోనే వదులుకోవల్సి వున్నది. పైప్రాంతాలు ఏవీకూడా "బ్రిటిష్" ఇండియా-లోనివికావు. ఆ ప్రాంతాలలోని ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోడానికి అక్కడ వచ్చుక్కై వా ఎన్నికలుజరపలేదు. వాటినిపాకిస్థాన్‌లో ఎందుకు కలుపుకుంది? ఆ హక్కు పాకిస్తాన్‌కు ఎక్కడినుంచి వచ్చింది?

ఫక్తూనిస్తాన్

ఫక్తూన మాతృభూమి అయిన ఫక్తూనిస్తాన్ విషయంలో పవిత్రమైన బాధ్యతాన్ని గంగపాలు చేసింది పాకిస్తాన్. భారత దేశం బ్రిటిషువారి హయాంలో వుండగా ఈ ప్రాంతం భారత దేశంలో తిరి వుండలేదు. ఈ ప్రాంతం ఈ కింద జిల్లాలతో కూడివున్నది. అవి యిని: పెషావర్ మర్దాన్ కోహాట్ బన్నూ, డేరా ఇస్మాయిల్ ఖాన్. దానిని బ్రిటిష్ వారు తమ ప్రాంతంగా కూడ ఎన్నడూ పరిగణించలేదు. ఫక్తూన మాతృభూమి అయిన ఆ ప్రాంతాన్ని విదేశప్రాంతంగా పరిగణించారు పశ్చిమలకూ పశ్చిమ పాకిస్తాన్‌లోని పంజాబీలు. సింధీలు మూడు బెంగాల్‌లోని బెంగాలీలకూ ఎందుకూ ఏవిధమైన పోలికలూ దాకలు లేవు సుమారు 1698 ప్రాంతంలో, వారిని ఇలవంతంగా, బలప్రయోగంద్వారా బ్రిటిషు పాలకులిందకు తెచ్చారు. కోల్పోయిన సంపాతంత్ర్యాన్ని సంపాదించుకోడానికి వీరాదివారు పోరాటాన్ని సాగిస్తూ వున్నారు. వారు మొగలాయి పరిపాలనను ఎన్నడూ అంగీకరించలేదు. మొగలు పాదుషా పౌరరంగజేబు ఫక్తూన్‌లను జయించడానికి జరిపిన దండయాత్ర విఫలమైంది. తమ మాతృభూమిని ఆక్రమించడానికి ఇస్లాం పేరుతో ముస్లిం రాజులుచేసిన ప్రయత్నాలను ఫక్తూన్‌లు తిప్పికొట్టారు.

వాగ్దానభంగం

1946 లో బ్రిటిషు ప్రధాని అయిన లార్డ్ పెథిక్ లారెన్స్ లండన్‌లో ఒకసమావేశంలో మాట్లాడుతూ వారికి పవిత్రమైన ఒక వాగ్దానం చేశారు. "భారత ఉపఖండంలో జరుగనున్న మార్పులు మీ స్వాతంత్ర్య హక్కుకు ఎట్టి భంగం కలిగించవని బ్రిటిషు ప్రభుత్వం తరపున హామీ యిస్తున్నాను" అని ఆ పెథిక్ అనడం వారికి వాగ్దానంచేశారు కాని 1947 లో ఈ వాగ్దానాన్ని బుట్టదాఖలు చేసి వారిని పాకిస్తాన్‌కి అప్పగించారు ఈవాడు. వారి కోర్కెకు విరుద్ధంగా - పాక్ నియంత అయూబ్ వారిని పరిపాలిస్తున్నాడు. ఫక్తూన్‌లను బలప్రయోగంద్వారా అణచివేస్తున్నాడు. 1948 శీతాకాలంలో పెషావర్ సమీపంలోని సర్దార్ యాత్ అనేచోట ఘోరమైన కాల్పులు జరిగాయి అది జరియస్ పాలాకాగా ఉరవతంతో సంతూరుకుందని చరిత్రలో లిఖించబడింది. స్వయం నిర్ణయాధికార సూత్రాన్ని ప్రసిడెంటు అయూబ్ ఫక్తూనిస్తాన్‌కు ఎందుకు వర్తింపచేయడు? తాముగా పాకిస్తాన్‌లో చేరలేదని, తమను బలవంతంగా పాకిస్థాన్‌లోకి తోశారనీ ఫక్తూన్‌లు ఫిర్యాదు చేస్తున్నారు పాకిస్తాన్ అవతరణకు 1947లో ఆమోదించబడిన భారత స్వాతంత్ర్య ప్రభావ చట్టంలో, పశ్చిమాన పాకిస్తాన్‌లో చేర్చడానికి నిబంధనగాని అవకాశంగాని ఏ మీ లేదు పై చెప్పిన "కొండజాతి ప్రాంతాలపై బ్రిటిషు సార్వభౌమాధికారం పర్యవసాక్కులు. అధికారాలూ 1947 ఆగస్టు 15తో అంతమైనాయని, ఆ చట్టంలోని 7వ సెక్షనులో స్పష్టంగా పేర్కొనబడింది అటువంటప్పుడు ఫక్తూనిస్తాన్ పాకిస్తాన్‌లో భాగం ఎలా అయింది? ఏ ఒక్కరాష్ట్రపువుగాని, జిల్లాగాని ఏ రాజ్యాంగ పరిషత్తులోగాని కూర్చోలేదు పాకిస్తాన్‌తో చేరతామని ఏ పత్రంపైనా సంతకం చేయలేదు ఫక్తూన్ తరపున వారి నాయకుడుగాని, వారి ప్రభువుగాని పాకిస్తాన్‌కు అనుకూలంగా ఏమీ చెప్పలేదు కనీసం వారికి అందించిన గ్రాంటు ఫక్తూన్‌లను పాకిస్తాన్‌కు అప్పగించారా, ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ ఫక్తూన్ జాతికి స్వయం నిర్ణయాధికారాన్ని ఎందుకు ప్రసాదించడు?

ఫక్తూన పోదర జాతి అయిన బెలూచీలగురించి బెలూచిస్తాన్ సంగతేమిటి? బెలూచీల మాతృదేశంపై పరిపాలన చలాయించడానికి అయూబ్‌ఖాన్‌కు అధికారం ఎవరు యిచ్చారు? ఈ ప్రాంతంలో మొదటో యీ గ్రాండిని చేర్చుడేది బెలూచీస్, లోగడ ఖాన్ ఆఫ్ కాలత్ పరిపాలన కిందవున్న ప్రాంతాలు. ఆ రెండుప్రాంతాల ప్రజల జాతి ఒకటే భాషాపరంగా ఈ విభజన అవసరమైనట్టిది బెలూచిస్తాన్ 1891 లో బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైంది భారత స్వాతంత్ర్య ప్రభావచట్టంలోకి బెలూచిస్తాన్ పాకిస్తాన్‌కు అప్పగించబడింది బెలూచీలకు స్వయం నిర్ణయాధికారం యివ్వడం 1947లో జిన్నా ఒక జాతీయ దురహంకారంతోపాటు ఖాన్ ఆఫ్ కాలత్‌కు పంపగంతో ఆయన పాకిస్తాన్‌లో చేరాడు

పశ్చిమ పాకిస్తాన్ ఉత్తరాగా వగల చిత్రాల్ ప్రాంతం సంగతి తీసుకోండి అక్కడివారు కూడ ఫక్తూన్లే భారత దేశ విభజనాంతరం పాత్ కిలాగ్రిల్ కాశ్మీర్ రాజు భారత దేశంలో చేరినట్లే పాకిస్తాన్‌లో చేరారు

కాశ్మీరు. భారత దేశంలో విలీనం చేయబడిన పాకిస్తాన్ వాదిస్తోందికదా కాలక్రమే, చిత్రాల్ సాధ్యకరమే పూర్తిలా పంగతేమిటి?

భారత దేశ విభజనకు రూపొందించబడిన భారత స్వాతంత్ర్య ప్రభావచట్టం పరిపూర్ణమైనది. సమగ్రమైనదీనూ. ఈ చట్టంలోని పరతంత్రప్రకారం. మాజీ భారత సంస్థానాలు భారత దేశంలోగాని పాకిస్తాన్‌లోగాని చేరాలంటే ఆ సంస్థానాధీశుడు విలీనీకరణ పత్రంపై సంతకం చేయడమే ఏకైక మార్గంగా పేర్కొనబడింది ఈ పరతకంలో వివాదాన్ని పాకిస్తాన్ కాగా సద్వినియోగం చేసుకున్నది. ఈ మాత్రం చెల్లదని యివ్వడంలో పాకిస్తాన్ ముక్కలు కాకతప్పదు. పాకిస్తాన్ పాయకులు ఈ పరమ సత్యాన్ని గుర్తించి, తమకు నిలుగా వున్నంతవరకూ, ఈ మాటాన్ని ఆమోదిస్తున్నారు. ఏ దేశంలో చేరాలన్న నిర్ణయం చేసే అధికారం పూర్తిగా ఆయా సంస్థానాధీశులదే అని 1947లో జిన్నా ప్రకటించాడు. కాని కాశ్మీరు విషయంలో మాత్రం యిందుకుభిన్నమైనమాట జిన్నా పలకడం చేయాలంటున్నది పాకిస్తాన్ కొన్నింటి విషయంలో ఈ మాట్రాన్ని ఆమోదించడం, మరికొన్నింటి విషయంలో యిదే మాట్రాన్ని తిరస్కరించడం పాకిస్తాన్ సంప్రదాయమే ఏతం పేరుచెప్పి దేశ విభజన జరగాలన్నారు పశ్చిమ బెంగాలు పంజాబీ జాతిపేరుచెప్పి బెంగాలు పంజాబు పూర్తిగా తమకేకావలన్నదీజిన్నాయే లండన్‌లో 1948 అక్టోబరు 6వ తేదీన, జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాటాడుతూ, బార్డర్ కౌంటర్ జాబితా యిలా అన్నారు: మత ప్రాతిపదికపై దేశ విభజనను కోరుతున్నందున యీ సూత్రం పంజాబు బెంగాల్‌లకు వర్తిస్తుందని వాటినికూడా విభజించాలనీ అనేవరకి జిన్నా బంగారుపడిపోయాడు ఆ రాష్ట్రాలను విభజించారాక జిన్నా గట్టివాదం తప్పకపోయింది. అని జాతీయ లక్షణాలు గలవని విభజనవల్ల ఇవిగా దెబ్బతింటాయని జిన్నా వాదించాడు ఆ వాదనకుఅంగీకరించాలని అయితే ఆమాత్రంయావద్భారత దేశానికి వర్తింప యాలని పేచీ అన్నాను. అది ఆయనకు యిష్టం లేక పోయింది. మేముళాశాంతంగ్రమణాలన్నీ పరిశీలించి చిట్టచివరకు రెండు విభజనతో పాటు పంజాబు బెంగాలుల విభజనకు అంగీకరించాము

భారత దేశం కాశ్మీర్ ప్రత్యేక స్వయం నిర్ణయాధికార సూత్రాన్ని ప్రతిపాదిస్తే తప్ప యుద్ధం విరమించమని అయూబ్‌ఖాన్ అంటున్నాడు కాను కాశ్మీరి రక్షకుడనని ఆయనకుబాయిస్తున్నాడు ఈ విధంగాబుకాయించడానికి నైతికంగాగాని న్యాయశాస్త్రరీత్యాగాని ఆయనకుగల హక్కేమిటి? పశ్చిమ పాకిస్తాన్ ప్రజలు ముస్లింలు కాబట్టి ఇస్లాం మతం పేరుతో అయూబ్ ఈ వాక్కును ప్రకటిస్తున్నాడా? భారత దేశంలో సుమారు 50మిలియన్లు ముస్లింలున్నారు. యావత్ పశ్చిమ పాకిస్తాన్‌లోని ముస్లింల సంఖ్య కంటే భారత దేశంలో ముస్లింల సంఖ్య ఎక్కువ, భారత దేశంఅయూబ్ యొక్క యీవాదాన్ని అంగీకరించదు. ప్రపంచం మొత్తంలో ముస్లిం జనసాంఖ్యాధిక్యంగల దేశాలలో భారత దేశం మూడవది పరిగణించబడింది కొన్ని ముస్లిం మత పీఠాలు భారత దేశంలో వున్నాయి భారత రిపబ్లిక్‌లోని పార్లమెంటు శాసనసభలలోనూ ఉద్యోగాలు ముస్లింలకు ప్రసేళ్ల మున్నాది

మన ఉపరాష్ట్రపతి ముస్లిం. గవర్నర్లలో ఒక గవర్నరు ముస్లిం కేంద్ర రాష్ట్రమంత్రి మండళ్లలో ముస్లింలనేకమంది వున్నారు. ప్రధాన న్యాయమూర్తులతోసహా అనేక మంది ముస్లిం న్యాయమూర్తులుగావున్నారు సాయుధ దళాలలోనూ. పోలీసు శాఖలోని ఉన్నత పదవులలో అనేక మంది ముస్లింలున్నారు. కాశ్మీర్ పట్ల తమ అసలు ఉద్దేశ్యాలను కప్పిపుచ్చి, ముస్లింలసంరక్షకుడుగా, భారత ముస్లింల రక్షకుడుగా పాకిస్తాన్ ఆడుతున్న నాటకాన్ని భారత దేశం అంగీకరించజాలదు.

అయూబ్‌ఖాన్ యొక్క ఈ "రక్షకుని" హాత్రకు అంగీకరిస్తే దీనికి అంతు ఎక్కడ? ముస్లిములు అధికసంఖ్యలో గల ప్రాంతాలు భారత దేశంలో చాలా ఇన్నాయి. ఆ పేజీ పట్టణాలలో ముస్లింలే అధికసంఖ్యలో వున్నారు ఈవాడు కాశ్మీరి ప్రజల "రక్షకుడుగా" అయూబ్‌ఖాన్‌ను మనం అంగీకరిస్తే రేపు భారత దేశంలోని ముస్లిములు అధిక సంఖ్యలో వున్న ప్రాంతాలన్నీ పాకిస్తాన్‌కు చేరాలంటారు కాశ్మీరులోని భారత ముస్లిములను వశపరచుకోడానికి భారత దేశం పాకిస్తాన్ పని యుద్ధం చేయనిస్తే భారత దేశానికి చిన్నాభిన్నం చేయడానికి పాకిస్తాన్‌కు నిధులు యిచ్చినవాళ్ళు మౌఖాం

భారత ముస్లిముల "రక్షకుడు"గా అయూబ్ పుంజాలంలో యితర ప్రాంతాలలోని ముస్లింల సంగతేమి? పాకిస్తాన్ అవతల ఆఫ్‌గనిస్థాన్ వుంది సోవియెట్ మధ్య ఆసియాలో ముస్లిం రిపబ్లిక్ లున్నాయి ఇతర దేశాలలోని ముఖ్యంగా ముస్లిమేతర దేశాలలోని ముస్లింల ప్రధాన రక్షకుడుగా అయూబ్ అంగీకరిస్తే ఆ గమన ప్రస్థానం హస్తం సోవియెట్ యూనియన్ పైకి కూడ జాపుతాడు.

మత ప్రాతిపదికపై ప్రజాస్వామిక దేశం మనగడకోసం భారత దేశం యీవాడు పోరాటాన్ని సాగిస్తోంది కాశ్మీరులో కూడా ఈ సిద్ధాంత రక్షణకే భారత సైనికులు-ముస్లిములు. యితరులూ యీవాడు పాల్గొన్నారు. భారత దేశం వలన సామాజ్యవాదాన్ని అమలపరిస్తున్నదని పుట్టో ఆరోపించాడు. వలసతత్వం అంటే ఏమిటి? ఆక్రమణ ప్రజలను కొల్లగొట్టడం పశ్చిమ పాకిస్తాన్ ప్రజలు తూర్పు పాకిస్తాన్ ప్రజలను ఏవిధంగా కొల్లగొడుతున్నారు ఫక్తూన్ యొక్క, బెలూచీల యొక్క స్వాతంత్ర్య కాంక్షను అణచివేయడం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీరులోని ప్రజలను దురదృష్టదారిద్ర్యంలో ముంచడం అక్కడా యాంత్రిక పాకిస్తాన్‌లోనూ జాతీయుల స్వాతంత్ర్యాన్ని కబళించడం వేలాది ప్రజలను ఆకలి పెట్టడం

చిత్రాల్, స్వాత్ తదితరసంస్థానాల విషయంలో జిన్నా అంగీకరించిన సిద్ధాంత ప్రకారమే కాశ్మీరు భారత దేశంలో విలీనమైనది. కాశ్మీరు ప్రజల ప్రతినిధులుగల రాజ్యాంగ పరిషత్తు దానిని ఆమోదించింది భారత దేశం కాశ్మీరు లీనీకరణను కాశ్మీరు ప్రజలు ఆమోదించారు భారత దేశంలోని కాశ్మీరు లీనీకరణ జరుగుతేలేదని కాశ్మీరు భారత దేశంలో అంతర్భాగమని అవాడు పేర్కొన్నట్లు ప్రకటించాడు. ఈవాడు స్వయం నిర్ణయాధికార సూత్రం వల్లనే పేస్తూ తగుదునమ్మా అని కాశ్మీరుల విషయంలో. పాకిస్తాన్ కూడుతున్న మొసలి కన్నీరుకు ప్రపంచంలోని ఏదేశమూ మోసపోకూడదు కాశ్మీరు యీవాడు ఎదుర్కొంటున్న సమస్యలు అది కాదేకాదు. భారత దేశంలోని మత ప్రమేయంలోని ప్రజాస్వామిక వ్యవస్థకూ దక్షిణాసియాలోని ప్రజాస్వామ్యం మనగడకే అక్కడ ప్రమాదం ఏర్పడింది.

మార్క్సిస్టుసిద్ధాంతాలకు చైనాద్రోహం

ఏవిధమైన సైద్ధాంతిక విభావంకానీ నీతి నిజాయితీలు కానీ లేని పెకింగ్ ప్రభుత్వం ఇటీవలివరకూ మనపై దుష్ప్రచారం జరిపి చివరకు మళ్ళీ దురాక్రమణకు పాల్పడడానికి సిద్ధమవుతోంది. మార్క్సిస్ట్-లెనిన్ సూత్రాలప్రకారం ఒక దేశం మరొక దేశంపై దురాక్రమణ జరపడం నిషిద్ధం. ఒక పక్క ఇండియాపై దురాక్రమణ జరుపుతూ మరోపక్కన మార్క్సిజంలెనినిజం వల్లెవేస్తూ తమ కాపాడడమే తమ లక్ష్యమని చైనా నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు ఈ రెంటికీ ఎలా పొసగుతుందో వారికే తెలియాలి.

నేతోబాటు తోకై పెట్టిన పాకిస్తాన్ ప్రభుత్వంగా శుభాలు కలిసి మనకు దృష్టపథంలేని ఇండియాపై దురాక్రమణ జరపడంవల్ల వారిలో నిజాయితీలేదని స్పష్టమవుతున్నది.

1914లో గీసిన మెక్‌మహాన్ రేఖను తాము గుర్తించడంలేదని పెకింగ్ ప్రకటించింది. అప్పటి ప్రభుత్వాలు సామ్రాజ్యవాద ప్రభుత్వాలు కాకపోవడం వల్ల తమకూ ఆ రేఖను గుర్తించడం లేదని వాదించింది రాజులకాలంలో ఎవరికి చెందవలసిన భూభాగాన్ని వారు ఆక్రమించుకుంటూ ఉండేవారు కాబట్టి ఏదో ఒక తేదీని నిర్ణయించుకొని ఆ తేదీనాటి పరిస్థితి ప్రకారం సరిహద్దులను మళ్ళీ ఇప్పుడు నిర్ణయించుకోవడం అసాధ్యమని స్పష్టమవుతున్నది. ఇదే విషయాన్ని రష్యాకూడా చెప్పాక స్పష్టం చేసింది. అందువల్ల ఇప్పుడు ఉన్న సరిహద్దులను అలాగే ఉంచడం మంచిదని. వాటిని ఉల్లంఘించడానికి చర్యలు గైకొంటే మాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కూడా రష్యా హెచ్చరిక చేస్తోంది. కాని పాత్రమాత్రపు స్థిరనిర్ణయాలను ఆక్రమించడానికి ఇస్లాం పేరుతో ముస్లిం రాజులుచేసిన ప్రయత్నాలను ఫక్తూన్‌లు తిప్పికొట్టారు.

వాగ్దానభంగం

1946 లో బ్రిటిషు ప్రధాని అయిన లార్డ్ పెథిక్ లారెన్స్ లండన్‌లో ఒకసమావేశంలో మాట్లాడుతూ వారికి పవిత్రమైన ఒక వాగ్దానం చేశారు. "భారత ఉపఖండంలో జరుగనున్న మార్పులు మీ స్వాతంత్ర్య హక్కుకు ఎట్టి భంగం కలిగించవని బ్రిటిషు ప్రభుత్వం తరపున హామీ యిస్తున్నాను" అని ఆ పెథిక్ అనడం వారికి వాగ్దానంచేశారు కాని 1947 లో ఈ వాగ్దానాన్ని బుట్టదాఖలు చేసి వారిని పాకిస్తాన్‌కి అప్పగించారు ఈవాడు. వారి కోర్కెకు విరుద్ధంగా - పాక్ నియంత అయూబ్ వారిని పరిపాలిస్తున్నాడు. ఫక్తూన్‌లను బలప్రయోగంద్వారా అణచివేస్తున్నాడు. 1948 శీతాకాలంలో పెషావర్ సమీపంలోని సర్దార్ యాత్ అనేచోట ఘోరమైన కాల్పులు జరిగాయి అది జరియస్ పాలాకాగా ఉరవతంతో సంతూరుకుందని చరిత్రలో లిఖించబడింది. స్వయం నిర్ణయాధికార సూత్రాన్ని ప్రసిడెంటు అయూబ్ ఫక్తూనిస్తాన్‌కు ఎందుకు వర్తింపచేయడు? తాముగా పాకిస్తాన్‌లో చేరలేదని, రాజకీయ దృక్పథంతోకి వారికి తేడాలేదని విషయం రుజువవుతున్నది

స్వచ్ఛమైన ప్రజాస్వామిక వ్యవస్థ సంస్థాపన మార్క్సిజం చరమ లక్ష్యం సోవియట్ రష్యాలో విప్లవం విజయవంతమైనతరువాత లెనిన్ వాయకత్వాన ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పాటుకు కృషి జరగాల్సి వుంది. అయితే ఆ పనిచేయకుండా ట్రాట్స్కీరు దానికి విరుద్ధమైన విధానాలు అనుసరించాడు. నియంతృత్వాన్ని సాధనకు ఆయుధాలు కాకుండా స్టాలిన్ నియంతృత్వ విధానాన్ని అంతర్జాతీయ రంగంలో ట్రాట్స్కీ దుస్సాహసవాదిక విధానాన్ని చైనా నాయకులు అనుసరిస్తున్నారు. తమ జాతీయ దురభిమాన విధానానికి కమ్యూనిజంరంగు పులుముకున్నారు. ఇటువంటి విధానాన్ని "బాలారిష్టం"గా అభివర్ణిస్తూ అనాడే లెనిన్ ఖండించాడు

పిట్టన్నిటిద్వారా ఏ విధంగా చూసినప్పటికీ పరిణామాలపై ఏదైనా వివాదం అంటే సైనిక చర్యకు తలపడడం ఎంత మాత్రం సమర్థనీయం కాదు.

ఒకపక్క పలపాలలో పగుతున్న హాంకాంగ్, మకావుదీవులకు విమోచన కలిగించలేని చైనా శాంతి కాముకమైన ఇండియాపై మళ్ళీ దాడి జరపడానికి సిద్ధమైనది తమదేశజనాభాలో మిగతా అన్ని దేశాలకంటే ఎక్కువని గర్వంతో యుద్ధోన్మాద పైఖరిని అవలంబిస్తున్న చైనా ప్రతిఘటించడానికి భయపడవలసినపనిలేదు. తరువాత మన దేశమే అత్యధిక జనాభాకలది ఇతర దేశాల నుండి అయుధాలు సరఫరా చేసుకోవచ్చు. అది క్షణంలో కూడా చైనా వాయకులలో విచేకోదయం కలగడానికి మళ్ళీ దాడికే తలపడితే ప్రతి భారతీయుడూ పెద్దా పాలు తమ ప్రాణాలను పరిరక్షణకు సిద్ధపడతారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలు నిమిత్తకలిందవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శత్రువుల బలం అధికంగా ఉన్నప్పటికీ స్వాతంత్ర్యమిచ్చి క్షణక్షణం ప్రాణాలను సైతం పణకు పెట్టి యుద్ధరణ గావించి శత్రువుల రక్షణతో తర్వాణచేసిన వీరులు వారికి కాలాంతరాలలో కలువులేదు. ఉదాహరణకు ప్రెస్టిరాజు రాణా ప్రతాప సింహుడు చత్రపతి శివాజీ రణజిత్‌సింగ్ ప్రభృతులు ఎంతోమంది ఉన్నారు

బ్రిటిష్ పలపాలనలోనుండి విమోచన పోరాటంలో భగత్‌సింగ్‌వంటి యోధులు ఎంతోమంది ఇన్నారు.

ఇటువంటి నాయకుల త్యాగం ద్వారా అశాంతివాణి ప్రచారం చేయాలి అదే అవసరం.

ప్రజావాణి

ఇండోనేసియా మిత్రద్రోహం

ఆర్యా

ఇటీవల ఇండోనేషియా రాజధాని జకార్తాలోనూ మరికొన్ని పట్టణాలలోనూ భారతీయులకు జరిగిన అవమానం సహించరానిది ఆత్మగౌరవం కలిగిన భారతజాతికి ఇండోనేషియన్ మూకల చర్య అగ్రహావేశాలు కలిగించినదనడంలో సందేహంలేదు

మన దేశంల

వాణిజ్యభూమి

సైన్యానికి సరఫరా చేసే వనస్పతి నిల్వలపై బ్యాంక్ రుణాలఆంక్షలమినహాయింపు

బొంబాయి సెప్టెంబరు 21

భారత ప్రభుత్వ మిలిటరీ కొనుగోలు సంస్థకు కాంట్రాక్టు పద్ధతిపై డెలివరీ చేయడానికై వనస్పతి ఉత్పత్తిదారుల వద్ద ఉన్న వనస్పతి నిల్వలపై వనస్పతి ఇతర వెజిటబుల్ ఆయిల్స్‌పై బ్యాంకులు అడ్వాన్సులు ఇచ్చే విషయంలో మార్జిన్‌లు, సేవింగ్ పరిమితులను పూర్తిగా తొలగించబడినట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, సెప్టెంబర్ 21

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందకొడిగా సాగింది ఆపరేటర్లు ఎవరూ సమాత్రం ఆసక్తి కనబరచకపోవడంతో వేలాలు ఏమీ జరగలేదు.

ముగింపుధరలు (సెప్టెంబరు 21)

బెస్ట్ ఫ్యుయిల్స్:-ఆజమ్‌జాహి 45-00 డి.వి.ఆర్. 72-50. ఎమ్ ఎస్. కె 1-37 సిర్ సిల్క్ 6-31. ఉస్మాన్ సాహి 45-50, మార్టిన్ 10-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 10-00.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్ 11-12 హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00. హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంత భాగం చెల్లించినది 7-50 మోపెడ్స్ ఇండియా 10-00. ఆంధ్రా ఫౌండ్రి 7-50.

కెమికల్స్:- కెమికల్ ఫార్మ్ స్యూటికల్స్ 15-00 కెమికల్ ఫెస్టిలైజర్ 7-50. బయోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-40, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 10-12 హిందుస్తాన్ పోలిమర్ 100-00. హిందుస్తాన్ పోలిమర్ కొంత భాగం చెల్లించినది 50-50

మిశ్రమజాబితా.- వజీర్ సుల్తాన్ 38-00, తుంగభద్రాఇండస్ట్రీస్ 10-00 హైదరాబాద్ రోలర్ ఫ్లోర్ 7-75, ఆస్బెస్టాస్ సిమెంట్ 36-00 హైదరాబాదు పోటరిస్ 12-00, పవ్వమ్ సిమెంట్స్ 100-00ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ 100-00,ఇండియన్ టెలిఫోన్ కొంత భాగం చెల్లించినది. 60-00, నిర్మూర్ పేపర్ 11-12, నిజామ్‌సుగర్ 58-40.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 3 3/4 శాతం (1976) 97-25. 4 1/2శాతం (1974 97-75, 4 1/2 శాతం (1970 97-00) (1972) 92-00 4 శాతం (1967) 97-00. (1968) 97-00, (19690 96-50, (1971) 96-25.

హైదరాబాదుస్టేట్ రుణాలు 4శాతం (1967) 97-00. (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాతం (1975) 94-00.

డిబెంచర్లు.- తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం 900-00

ప్రిఫరెన్స్‌షేర్లు:- జాబితా - నిజామ్ సుగర్స్ 5 శాతం 18-75 నిజామ్ సుగర్ 4 శాతం 15-00 వజీర్ సుల్తాన్ 7 శాతం-9-75, పవ్వమ్ సిమెంట్స్ 9 3 శాతం 100 0. నిర్మూర్ పేపర్ 6 శాతం 82-76 సిర్ సిల్క్ 6 శాతం 125-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75; పవ్వమ్ సిమెంట్ 9.8 శాతం 100-00, ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9 5 శాతం 100-00! 10-00; పెన్‌గన్ టెక్స్‌టైల్స్ 9 5 శాతం 100-00 ఆంధ్రాఫౌండ్రి 9 3 శాతం 75-00. తెలంగాణా స్పిన్నింగ్ 0 3 శాతం 10

రైల్వేలు.-

ఎన్ ఎస్ రైల్వే 5 శాతం 210-00 ఎస్.ఎస్. రైల్వే 6 శాతం 220-00.

యూనిట్ రేటు

బొంబాయి సెప్టెంబర్ 21

రేపటిరోజున(22వ తేది) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపుధర:- 10-10.

తిరిగి కొనుగోలు ధర:-10-00

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 21

రెడి ధరలు:-

